ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్: నాగేంద్ర సంపుటి : 01 | సంచిక : 253 | హైదరాబాద్ 17-12 - 2024 పేజీలు : 4 | వెల రూ.6/-



# అవినీతి, కుట్రలతో... పోలవరం నాశనం

డ్యామేజీ పనుల్ని మళ్లీ చేయక తప్పటం లేదు

రూ.2400 కోట్లు అదనపు ఖర్చు

అయిదేళ్లలో 3.4శాతం పనులే చేశారు

రూ.2,340 కోట్లు దారిమళ్లాయి

రూ.2000 కోట్ల పనులు ఆగిపోయాయి

2026 మే నాటికి పనులు పూర్తి చేయాలి

ప్రస్తుతం రూ.12,157 కోట్లు మంజూరు

రూ.2300 కోట్లు విడుదల చేశారు

16,400 ఎకరాల భూమి అవసరం

2026 నాటికి ఆర్ ఆర్ ప్యాకేజీ పూర్తి చేస్తాం

పోలవరంలో చంద్రబాబు

( ఏలూరు బ్యూరో) : అసమర్థత, అవగాహన రాహిత్యం, అవినీతి, కుట్రతో పోలవరాన్ని నాశనం చేశారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టులో సోమవారం ఆయన పర్యటిస్తున్నారు.



## ఏపీ నుండి ముగ్గురు రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకారం..

ఆంధ్రప్రదేశ్ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన ముగ్గురు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఆర్ కృష్ణయ్య, సానా సతీష్ ఇవాళ ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభలో ఈరోజు ఉదయం వారితో ఛైర్మన్ జగదీప్ దన్‌ఖడ్ ప్రమాణ స్వీకారం చేయించారు.



### అమిత్ షాకు చేతకాకుంటే 1.25 కోట్ల

## సోదరీమణులకు అప్పగించాలి: కేజ్రీవాల్

అమిత్ షా తప్పుకోవాలన్న అరవింద్ కేజ్రీవాల్ మహిళలకు అప్పగిస్తే ఢిల్లీ సమస్యలను సరి చేస్తారని వ్యాఖ్య కేంద్రం ద్రవ్యోల్బణం పెంచుకుంటూ పోతుంటే, తాము ఉచితంగా ఇస్తున్నామన్న కేజ్రీవాల్‌ఢిల్లీని మేనేజ్ చేయడం మీకు చేతకాకుంటే ఆ విషయాన్ని అంగీకరించి తప్పుకోవాలని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ సూచించారు. వివరాలు 2లో



### తండ్రి డబ్బుకోసం సోదరులను హత్య చేసిన సోదరి

గుంటూరు :ఉమ్మడి గుంటూరు జిల్లాలో తండ్రి డబ్బు కోసం సొంత సోదరులనే ఓ సోదరి హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే పల్నాడులోని నకరికల్లు యానాది కాలనీలో కృష్ణవేణి ఉంటున్న ఈమెకు ఇద్దరు సోదరులు ఉన్నారు.




## చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలక భేటీ

నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు పోలవరం నుంచి చంద్రబాబు రాగానే వెళ్లి కలిసిన పవన్ సచివాలయంలో దాదాపు 40 నిమిషాల పాటు సమావేశం ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సచివాలయంలో భేటీ అయ్యారు. వివరాలు 2లో



## పిఠాపురానికి వంద పడకల ఆసుపత్రి...

-ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు..

పిఠాపురం ప్రజల కల నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం తాజాగా కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## అవినీతి.. కుట్రతో పోలవరం నాశనం.. సీఎం చంద్రబాబు

డ్యామేజీ పనుల్ని మళ్లీ చేయక తప్పటం లేదు
రూ.2400 కోట్లు అదనపు ఖర్చు
అయిదేళ్లలో 3.4శాతం పనులే చేశారు
రూ.2,340 కోట్లు దారిమళ్లాయి
రూ.2000 కోట్ల పనులు ఆగిపోయాయి
2026 మే నాటికి పనులు పూర్తి చేయాలి
ప్రస్తుతం రూ.12,157 కోట్లు మంజూరు
రూ.2300 కోట్లు విడుదల చేశారు
16,400 ఎకరాల భూమి అవసరం
2026 నాటికి ఆర్ ఆర్ ప్యాకేజీ పూర్తి చేస్తాం
పోలవరంలో చంద్రబాబు

( ఏలూరు బ్యూరో) : అసమర్థత, అవగాహన రాహిత్యం, అవినీతి, కుట్రతో పోలవరాన్ని నాశనం చేశారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టులో సోమవారం ఆయన పర్యటిస్తున్నారు. తొలుత పోలవరం ప్రాజెక్టు హిల్ వ్యూ హెలిపాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి హిల్ వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల గురించి అధికారులు వివరించారు. పోలవరం పనులపై అధికారులు, ఇంజినీర్లతో చంద్రబాబు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ%%% అప్పర్, లోయర్ కాపర్ డ్యామ్, డ్రమాఫ్రమ్ పనులను పరిశీలించామని, 2020లో వరద ఉధృతితో ఇవన్నీ దెబ్బతిన్నాయన్నారు. నిర్మాణాల కింద మట్టి కోతకు గురి కావటంతో 200మీటర్లలో మట్టి దెబ్బతిందని వివరించారు.

ఇప్పుడు ఇసుక తెచ్చి హైడ్రో కాంప్రెషన్ చేస్తున్నామని, ఈ పనులకు రూ. 2400కోట్లు అదనంగా ఖర్చవుతోందన్నారు. కొత్త డయాఫ్రం పనులకు రూ.950 కోట్లు ఖర్చు అవుతోందని, పాత డ్రయాఫ్రంను రూ. 450 కోట్లుతో పూర్తి చేశామన్నారు. , శాండ్ ఫిల్లింగ్ కు రూ.360 కోట్లు, డీ వాటరింగ్ కు రూ. 211కోట్లు ఖర్చు అవుతోందన్నారు. ఇక నిర్మాణ ఖర్చులూ పెరుగుతున్నాయన్నారు. కాస్ట్ సిమెంట్ రేట్లు , లేబర్ ఖర్చులు పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.. 8,242 కోట్లు ఇస్తే రూ. 2,340 కోట్లు దారి మళ్లించారని, రూ. 2000 కోట్ల పనులు నిలిపి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. .తాము 70 శాతం పనులు పూర్తి చేస్తే గత ప్రభుత్వం కేవలం 3.84 శాతం పనులే చేసిందన్నారు. ఇక కాలువ ల పనులు జరగాలన్నారు. అంతర్జాతీయ నిపుణుల నివేదిక ప్రకారం ప్రధానికి, ఆర్థిక మంత్రిని నిధులు పెంచాలని అభ్యర్థించామన్నారు.

ఇప్పటి వరకూ ఫేజ్వన్ పనులు లేవు. కానీ త్వరిత గతిన అంచెల వారీగా ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించిందని, రూ.12,157 కోట్లు మంజూరు చేసి రూ. 2300 కోట్లు విడుదల చేసిందని సీఎం చంద్రబాబు వివరించారు. వర్క్ స్పీడ్ పెంచటానికి పోలవరం ఎడమ కాలువ పనులు ప్రారంభించేందుకు అనకాపల్లి వరకూ టెండర్లు పిలిచామన్నారు. అప్రోచ్ రోడ్ల పనులు, డీవాటరింగ్ పనులు చేస్తామన్నారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్ పనులను పక్ వర్క్ స్టార్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులను జనవరి 2న ప్రారంభిస్తామన్నారు. ఈసీఆర్ గ్యాప్ 1, ఈసీఆర్ గ్యాప్ 2 పనులను 2026 మే జూన్ లోపు చేస్తే.. మంచిదన్నారు. కుడికాలువ, ఎడమ కాలువ పనుల ఏడాదిన్నర లోపు పూర్తి చేయాలన్నారు. అప్రోచ్ పనులన్నీ.. స్పిల్ చానల్, పైలట్ చానల్ పనులు, రెగ్యులేటర్ పనులను 2027 ఫ్రిబ్రవరి నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ పనులకు 16,400 ఎకరాల భూమిని సేకరించాలని, భూసేకరణను 2025 ఏప్రిల్ నాటికి.. ఆర్ ఆర్ ప్యాకేజీని 2026 నాటికి పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని సీఎం చంద్రబాబు తెలిపారు. పోలవరం వల్ల 7.20 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు ఉందని తెలిపారు. 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి ఉందని తెలిపారు. పోలవరం, అమరావతి రెండు కళ్లు అని చెప్పారు. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తే ఏపీకి గేమ్ ఛేంజర్‌గా తయారువుతుందని చెప్పారు. పట్టిసీమ ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తే ఏపీకి గేమ్ ఛేంజర్‌గా తయారువుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

**పట్టిసీమతో కృష్ణానదికి అనుసంధానం..**

పట్టిసీమ ద్వారా కృష్ణానదికి అనుసంధానం చేశాం. త్వరలో నేరుగా కృష్ణా నుంచి సాగర్ కెనాల్‌కు పూర్తి చేయాలి. గొల్లాపల్లి రిజర్వాయర్ వస్తే మనకు ఇబ్బంది ఉండదు.వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుంది. అక్కడి నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్లొచ్చు. విశాఖకు తరలిస్తూ ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి, వంశధారకు నీళ్లు.. ఇది పూర్తి చేయగలిగితే అన్ని జిల్లాలకు ఎంతో ఉపయోగం. శ్రీకాకుళం నుంచి కర్నూలు, నెల్లూరు, తిరుపతి వరకు నీటి సమస్య ఉండదు. ప్రాజెక్టు ప్రాముఖ్యత చూస్తే 50 లక్షల క్యూసెక్కులు డిశ్చార్జ్ చేసే సామర్థ్యం. 93 మీటర్లు డయా ఫ్రం వాల్ అత్యంత ఎత్తైన స్పిల్ వే గేట్లు ఉంటుంది. బహుళ ప్రయోజనాల కోసం వినియోగించే ప్రాజెక్టు పోలవరం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## సచివాలయంలో ముగిసిన చంద్రబాబు, పవన్ భేటీ

నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు
పోలవరం నుంచి చంద్రబాబు రాగానే వెళ్లి కలిసిన పవన్
సచివాలయంలో దాదాపు 40 నిమిషాల పాటు సమావేశం

ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సచివాలయంలో భేటీ అయ్యారు. ఇవాళ చంద్రబాబు పోలవరం పర్యటన ముగించుకుని రాగానే, ఆయనను పవన్ వెళ్లి కలిశారు. చంద్రబాబు, పవన్ మధ్య సమావేశం దాదాపు 40 నిమిషాల పాటు సాగింది.

తన సోదరుడు నాగబాబుకు మంత్రి పదవిని ఇవ్వడంపై పవన్... సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపినట్టు తెలుస్తోంది. నాగబాబు ప్రమాణస్వీకారం అంశంపైనా చర్చించినట్టు సమాచారం. అంతేకాకుండా, కూటమి పార్టీల మధ్య కిందిస్థాయి నేతల వరకు సమన్వయం కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

తాజా రాజకీయ పరిణామాలు, మిగిలిన నామినేటెడ్ పదవులకు తుది జాబితా రూపకల్పన, ఇతర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. అంతేకాదు,




సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘనవిజయం అంశం కూడా చంద్రబాబు, పవన్ మధ్య చర్చకు వచ్చింది. రాబోయే సహకార సంఘాల ఎన్నికల్లో కూడా ఇదే విధంగా సమన్వయంతో ముందుకెళ్లాలని తీర్మానించారు.

# దోచుకోవడం దాచుకోవడంలో జగన్‌ను మించిన వారు లేరు






అమరావతి: విజన్ గురించి ప్రిజనరీకి ఏం తెలుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దోచుకోవడం దాచుకోవడంలో వైసీపీ అధినేత జగన్ రెడ్డిని మించినోళ్లు లేరని విమర్శించారు. విజన్ 2020ని ఎగతాళి చేసినోళ్లే నేడు ఫలితాలు అనుభవిస్తున్నారని చెప్పారు. ఉద్యోగాల గురించి మాట్లాడే జగన్ సైబరాబాద్ చూసి తెలుసుకోవాలని అన్నారు.

ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయని దుర్మార్గుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. తండ్రి పాలనను వాడుకుని లక్ష కోట్లు దిగమింగిన ఘనత జగన్ రెడ్డిది అని మండిపడ్డారు. తన పాలనలో ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టిన నీచ చరిత్ర జగన్ రెడ్డిదేనని ఆరోపించారు. సీఎం చంద్రబాబు గురించి, విజన్ గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ రెడ్డికి లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.అమరావతి: ఏపీ సీడ్స్, మార్క్‌ఫెడ్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీ సీడ్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు రాయితీపై అందించే అవకాశాలు మరింత మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చిరుధాన్యాలు, తృణధాన్యాలు సాగు, వినియోగం పెంచే విధంగా విత్తన దశ నుంచే రాయితీ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 35శాతం రాయితీపై గోదాములు ఇవ్వాలని అన్నారు. అద్దెకు ఇచ్చి గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత విక్రయించే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. రాయితీపై రైతులకు పచ్చిరొట్టె ఎరువుల విత్తనాలు అందించి, భూసారం పెంపు.. నాణ్యమైన దిగుబడి వృద్ధికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను అవగాహన కల్పించి వంద శాతం సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# చెవిరెడ్డికి హైకోర్టులో చుక్కెదురు



పోక్సో కేసులో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేదుకు నిరాకరణ
విచారణ ఎదుర్కొవలసిందేనని ఆదేశం ..
తదుపరి విచారణ 24కి వాయిదా ..

అమరావతి: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హైకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదైన పోక్సో చట్టం కేసు కొట్టివేయాలని వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో నేడు విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఇదే సమయంలో పిటిషనర్‌కు అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. క్వాష్ పిటిషన్‌లో అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. విచారణను ఎదుర్కొవలసిందేనని తేల్చ చెప్పింది హైకోర్టు..

## పిఠాపురానికి వంద పడకల ఆసుపత్రి

ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు.. పిఠాపురం ప్రజల కల నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం తాజాగా కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేస్తూ వైద్య, ఆరోగ్య శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. పిఠాపురం ఆసుపత్రిలో సౌకర్యాల కల్పన, వసతుల పెంపు కోసం రూ.38.32 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తుంది.

పెంచిన పడకలకు అవసరమైన ప్రత్యేక భవనాలు, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, కావలసిన ప్రత్యేకమైన సౌకర్యాల కల్పనకు ఈ నిధులను వెచ్చిస్తారు. ఆసుపత్రిలో పెరిగిన సామర్థ్యానికి అనుగుణంగా 66 మంది అదనపు వైద్య సిబ్బందిని నియమించనున్నారు.

## తండ్రి డబ్బుకోసం సోదరులను హత్య చేసిన సోదరి

గుంటూరు :ఉమ్మడి గుంటూరు జిల్లాలో తండ్రి డబ్బు కోసం సొంత సోదరులనే ఓ సోదరి హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే పల్నాడులోని నకరికల్లు యానాది కాలనీలో కృష్ణవేణి ఉంటున్న ఈమెకు ఇద్దరు సోదరులు ఉన్నారు. అయితే కృష్ణవేణికి పెళ్లి అయ్యింది. కానీ వ్యక్తిగత కారణాల వల్ల భర్తతో విడిపోయి సోదరుల ఇంట్లోనే ఉంటుంది. వారి తండ్రి ప్రభుత్వ ఉద్యోగస్తుడు. పక్షవాతంతో మరణించడంతో ప్రభుత్వం నుంచి డబ్బులు కోసం ముగ్గురి మధ్య రోజూ తగాదాలు జరుగుతున్నాయి.అనారోగ్యంతో ఉన్నప్పుడు కృష్ణవేణి చూసుకుందని, ఆ డబ్బులు తనకే చెందాలనుకుంది. ఈ విషయంలో సోదరులు విభేదించడంతో ఇద్దరు అన్నలను కూడా కృష్ణవేణి హత్య చేసింది. పెద్ద అన్నకు ఎక్కువగా మద్యం సేవించి చున్నీ మెడకు బిగించి హత్య చేసింది. చిన్న అన్నను కాలువలో తోసేసి హత్య చేసింది. పెద్ద అన్న ప్రభుత్వ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. గత కొన్ని రోజుల నుంచి డ్యూటీకి వెళ్లకపోవడంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెంటనే నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు.

## ఏపీ నుండి ముగ్గురు రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకారం..

ఆంధ్రప్రదేశ్ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన ముగ్గురు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఆర్ కృష్ణయ్య, సానా సతీష్ ఇవాళ ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభలో ఈరోజు ఉదయం వారితో చైర్మన్ జగదీప్ దన్‌ఖడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాజ్యసభ ఉప ఎన్నిక ఇటీవల జరిగిన సంగతి విదితమే.

ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ నుంచి బీద మస్తాన్ రావు, సానా సతీష్, బీజేపీ నుంచి ఆర్ కృష్ణయ్యలు బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో వీరు ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు 164 స్థానాలను కైవసం చేసుకున్నాయి. దీంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైంది.

## అమిత్ షాకు చేతకాకుంటే 1.25 కోట్ల సోదరీమణులకు అప్పగించాలి: కేజ్రీవాల్

అమిత్ షా తప్పుకోవాలన్న అరవింద్ కేజ్రీవాల్
మహిళలకు అప్పగిస్తే ఢిల్లీ సమస్యలను సరి చేస్తారని వ్యాఖ్య
కేంద్రం ద్రవ్యోల్బణం పెంచుకుంటూ పోతుంటే, తాము ఉచితంగా ఇస్తున్నామన్న కేజ్రీవాల్

ఢిల్లీని మేనేజ్ చేయడం మీకు చేతకాకుంటే ఆ విషయాన్ని అంగీకరించి తప్పుకోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ సూచించారు. నగరంలోని 1.25 కోట్ల మంది సోదరీమణులకు అప్పగిస్తే వారు ఢిల్లీ సమస్యలన్నింటినీ సరిచేస్తారన్నారు. ప్రస్తుతం అమిత్ షా చేతిలో పవర్ ఉంటే... మహిళలు బాధితులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఢిల్లీలో రెండు ప్రభుత్వాలు ఉన్నాయని, ఒకటి కేజ్రీవాల్‌ది అయితే రెండోది కేంద్ర ప్రభుత్వమన్నారు. పాలు, కూరగాయలు, పప్పులు, బియ్యం ధరలను కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిందని ఆరోపించారు. వారు ద్రవ్యోల్బణం పెంచుకుంటూ పోతుంటే తమ ఢిల్లీ ప్రభుత్వం మాత్రం ప్రజలకు అన్నీ ఉచితంగా వచ్చేలా చేస్తోందన్నారు.

ఎన్నికల తర్వాత మహిళల ఖాతాల్లో తాము వేయబోయే రూ.2,100ను కూడా కేంద్రం తప్పుబడుతోందని ఆరోపించారు. డబ్బు వృథా చేస్తున్నారంటోందని, మహిళలు బాగుపడటం బీజేపీకి ఏమాత్రం ఇష్టం లేదని విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ వద్ద ఎలాంటి అజెండా లేదని ఎద్దేవా చేశారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పర్యటన.. షెడ్యూల్ ఇదే!



గుంటూరు జిల్లా: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం రాష్ట్రానికి రానున్న రాష్ట్రపతి అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరతారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, ఉదయం 8.35 గంటలకు రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరతారు. ఉదయం 11.30 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు అనంతరం 12.05 గంటలకు మంగళగిరి ఎయిమ్స్‌లో స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరువుతారు. ఇందులో భాగంగా 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు బంగారు పతకాల బహూకరిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎయిమ్స్ మంగళగిరి పరిసరాల చుట్టూ పోలీసు పహారా ఏర్పాటు చేశారు.

# విద్యుత్ పొదుపు పై ప్రజలకు అవగాహన కల్పించండి



## -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

కర్నూలు, డిసెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్): :-

జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వాడకం పొదుపు పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా అందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజు రోజుకు విద్యుత్ వాడకం అధికం అవుతున్న నేపథ్యంలో విద్యుత్ వృధా కాకుండా ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యుత్ ను సమర్థవంతంగా వినియోగించుకునేలా విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు..పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన,వక్తృత్వపు పోటీలు, కళాశాల విద్యార్థులకు వర్క్ షాపులు నిర్వహించి విద్యుత్ సంరక్షణ పై అవగాహన కల్పించాలన్నారు.. మహిళా సంఘాలు,ఇతర వినియోగదారులకు, రైతులకు విద్యుత్ పొదుపు ఆవశ్యకత, సమర్థవంతంగా వినియోగించుకోవడంపై వివరించాలన్నారు..వినియోగదారులకు కరపత్రాలను పంపిణీ చేసి విద్యుత్ ఆదా గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, ఏపీ ఎస్పీడీసీఎల్ %ూజు% ఉమాపతి, %ఇజుూజు%,లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మరకత లింగేశ్వర స్వామికి అన్నాభిషేకం

మహానంది, డిసెంబర్ 16,(రిపబ్లిక్ న్యూస్):



ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని గాజులపల్లె రైల్వే స్టేషన్ గ్రామంలోని శ్రీ గంగా, గౌరీ సమేత మరకత లింగేశ్వర స్వామి ఆలయంలో ఆరుద్రోత్సవం పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపకులు కనుమర్లపూడి మస్తాన్ రావు ఆధ్వర్యంలో మరకత లింగేశ్వరుడికి అన్నాభిషేకం, విశేష అలంకరణ పూజలు చేపట్టారు. పలు ప్రాంతాల భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

## ప్రకృతి సేద్య కూరగాయలు అందుబాటులో ఉన్నాయి.ఏఓ పవన్ కుమార్.



వెలుగోడు డిసెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్

ప్రకృతి సేద్య పద్ధతి ద్వారా పండించిన కూరగాయలు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఏవో పవన్ కుమార్ సోమవారం తెలిపారు. వెలుగోడు మండలం వెలుగోడు ఎంపీడీవో కార్యాలయం నందు ప్రదర్శించిన ప్రకృతి సేద్య కూరగాయలు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ఇతర మండల స్థాయి అధికారులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన కూరగాయలు బీపిటి -5204 మరియు ఎన్.డి.ఎల్.ఆర్-7 రకాల బియ్యం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయనిక రహిత ఆహార ఉత్పత్తుల ద్వారా షుగరు బీపీ తదితర దీర్ఘకాలిక అనారోగ్యాలను తగ్గించి ఆరోగ్యం పెంపొందించు కోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మురారి, ఐసీడీఎస్ సూపర్వైజర్ కోమల, ఏఈలు శ్రీనివాసులు, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి నివారణకు 'మీకు తెలుసా'.కార్యక్రమం.




వెలుగోడు డిసెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్.

హెచ్.ఐ.వి పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు " మీకు తెలుసా " ప్రచార కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారి సిహెచ్ సౌందర్య, టీవీ సూపర్వైజర్ రాజు, మెరిబా సంస్థ అధికారి జుల్ఫికర్ అలీ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం వెలుగోడు పట్టణం రోఖియాబీ దర్గా ఆవరణలో మీరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల (సెక్స్వల్లీ ట్రాన్స్మీటెడ్ ఇన్ఫెక్షన్ -ఎస్టిఐ) గురించి ప్రజల్లో అవగామన పెంపొం దించేందుకు " మీకు తెలుసా " "ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జనాభాలో హెచ్.ఐ.వి , సుఖ వ్యాధులుల గురించి పరిజ్ఞానం,అవగాహన పెంపొందించడానికీ, సురక్షిత పద్ధతులు పాటించడానికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ మంది హెచ్.ఐ.వి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.అనుమానం ఉన్నవారంతా సిగ్గు పడకుండా తప్పనిసరిగా రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు.గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి హెచ్.ఐ.వి ఎలా సోకుతుంది, ఎలా నివారించ వచ్చు, వ్యాధి సోకినా వారి పట్ల ఎలా ప్రవర్తించాలనేదానిపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , యువరాజు, ఈశ్వరమ్మ, నరసమ్మ, రాజు,మెరిబా స్వచ్ఛంద సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ పై అవగాహన కలిగి ఉండాలి

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిరివెళ్ల మోడల్ స్కూల్లో అవయవదానంపై అవగాహన సదస్సు



నంద్యాల డిసెంబర్ 16 ( రిపబ్లిక్ న్యూస్):

స్థానిక సిరివెళ్లలోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో స్కూలు, జూనియర్ కాలేజీ విద్యార్థులకు అవయవదానంపై, నేత్ర దానంపై అవగాహన కల్పించడం జరిగింది

ఏపీ మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇస్రాత్ బేగం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, రిటైర్డ్ తహసిల్దార్ జనార్దన్ శెట్టి ముఖ్య అతిథులుగా పాల్గొనగా, సిరివెళ్ల రెడ్ క్రాస్ సభ్యులు హరికృష్ణ, రెడ్ క్రాస్ డిఎఫ్ఓ అబ్దుస్ సమి తదితరులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవయవదానంపై, నేత్రదానం పై అవగాహన కల్పించడమే కాకుండా, నైతిక విలువలు సామాజిక స్పృహ చిన్నతనం నుండి సామాజిక సేవ గురించి విద్యార్థులకు వివరించారు

ఆనంద్ గురూజీ మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ అయిన వారి నుండి మాత్రమే దాదాపు ఎనిమిది ఆర్గాన్స్ సేకరిస్తారని, చనిపోయిన వారి నుండి నేత్రములు మాత్రమే సేకరించే అవకాశం ఉంటుందని, ఇప్పటికీ మనదేశంలో లక్షలాదిమంది కార్నియా లోపంతో అంధులు గా మిగిలిపోతున్నారని, నేత్రదానం ద్వారా సేకరించిన నేత్రంల ద్వారా వీరందరికీ చూపులు ప్రసాదించే అవకాశం ఉంటుందని తెలియజేశారు

దస్తగిరి పర్ల మాట్లాడుతూ ప్రతి స్కూల్, కళాశాలలో జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్బులను ఏర్పాటు చేసి విద్యార్థులకు లలో శిక్షణ ఇవ్వడంతో పాటుగా పలు సామాజిక అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు

రిటైర్డ్ తాసిల్దారు నేత్రదానం కన్వీనర్ జనార్దన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో నేత్రదానంపై విరివిగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే నేత్ర సేకరణలో నంద్యాల జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేస్తామని తెలియజేశారు

ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బేగం మాట్లాడుతూ చాలా విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన రెడ్ క్రాస్ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు భవిష్యత్తులో ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో రిజిష్టర్ చేయాలి

## -అర్జీదారులకు కూర్చునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, డిసెంబరు, 16( రిపబ్లిక్ న్యూస్):



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కు వచ్చే అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారం పురోగతిపై అధికారులతో సమీక్షించారు.జిల్లాలో పిజిఆర్ఎస్ కు సంబంధించి అర్జీల పరిష్కారం బాగానే ఉందని, కానీ ఇంకా మెరుగు పరుచుకోవల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి వచ్చిన అర్జీలను రిజిస్ట్రేషన్ చేయకుండా తీసుకుంటున్నట్లు ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అలా చేయకూడదని, అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు..జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో వచ్చే అర్జీలు అన్నీ ఆన్లైన్ లో నమోదు అయ్యేలా జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు,మునిసిపల్ కమిషనర్ లు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీదారులకు కూర్చునేందుకు, అర్జీలు రాసుకోవడానికి వీలుగా జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అర్జీ పరిష్కారం అయిన తరువాత ఎండార్స్మెంట్ తో పాటు అందుకు సంబంధించిన విచారణ నివేదికలను కూడా వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..అర్జీని సక్రమంగా పరిష్కరించకుండా క్లోజ్ చేస్తున్నారని, నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.అర్జీ రీఓపెన్ అయితే, తదుపరి ఉన్నతాధికారులు అర్జీ పరిష్కారంపై విచారణ చేసి నివేదికను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా అర్జీ క్లోజ్ చేసే సమయంలో సంబంధిత అర్జీదారుడితో మాట్లాడి క్లోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు తీసుకున్న తర్వాత ప్రింటెడ్ రశీదు ఇవ్వడం లేదని ఫీడ్ బ్యాక్ వచ్చిందని, రెవెన్యూ సదస్సుల్లో ప్రింటెడ్ రశీదు ఇచ్చేలా చూడాలని, అలాగే పిజిఆర్ఎస్ లో కూడా రశీదులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

రీ ఓపెన్ కేసులు పత్తికొండ ఆర్డీఓ కు సంబంధించి 6, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే పత్తికొండ కు సంబంధించి 4, కర్నూలు ఆర్డీఓ కు సంబంధించి 3, డిపిఓ కు సంబంధించి 2 పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి 7 పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన వెరిఫై చేసి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోరిక్షాలకు ప్రత్యేకమైన ట్రాఫిక్ పీఎస్ నెంబర్లు





నంద్యాల క్రైం, డిసెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):

నంద్యాల పోలీసులు రోడ్డుప్రమాద నివారణ అవగాహన కార్యక్రమాలలో భాగంగా పట్టణంలో ఆటోరిక్షాలకు ప్రత్యేకమైన ట్రాఫిక్ పీఎస్ నెంబర్లను కేటాయించే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మార్గదర్శకాలతో నంద్యాల డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, ట్రాఫిక్ సీఐ బి.మల్లికార్జున గుప్త, ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యములో సోమవారం ప్రారంభించబడింది. ప్రయాణికుల సౌకర్యాన్ని పెంచడం, ట్రాఫిక్ క్రమశిక్షణను ప్రోత్సహించడం దీని ప్రధాన ఉద్దేశ్యం. ట్రాఫిక్ పీఎస్ నెంబర్ల ద్వారా ప్రయాణికులు ఆటోరిక్షాల వివరాలను సులభంగా గుర్తించగలుగుతారు. అదనంగా, ఈ విధానం ద్వారా అధికారులు వాహనాల పత్రాలు సరిగా వున్నవి అని నిర్ధరించు కోవచ్చు.

ఇది ఆటో డ్రైవర్లలో బాధ్యతను పెంపొందిస్తుంది. వాహనాల పర్యవేక్షణను మెరుగుపరుస్తుంది. ఈ డేటాను మూడు సంవత్సరాల పాటు సంరక్షించబడుతుంది. భవిష్యత్తులో నమోదు చేయబడని వాహనాలకు నంబర్లు కేటాయించే ఏర్పాటు కూడా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఆటో డ్రైవర్లకు మోటార్ వాహనాల చట్టం (ఎమ్వీ చట్టం) యొక్క నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన జరిమానాలు విధించబడతాయని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమం నంద్యాల పోలీసుల ద్వారా రోడ్డుప్రమాద నివారణను మెరుగుపరచడం మరియు పట్టణంలో క్రమశిక్షణగల ట్రాఫిక్ వాతావరణాన్ని పెంపొందించడంలో ఒక ముందడుగుగా నిలుస్తుంది.

# నేహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విజయ్ దివస్

వెలుగోడు డిసెంబర్ 16 :



వెలుగోడు పట్టణ జూనియర్ కళాశాల లో భారత ప్రభుత్వం క్రీడల మంత్రిత్వ శాఖ విభాగం నేహ్రూ యువ కేంద్రం కర్నూలు వారి ఆధ్వర్యంలో విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా యుత్ ఆఫీసర్ రాహుల్ గిరి రెడ్డి మాట్లాడుతూ భారత్కు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దాయాది దేశంతో వివిధ అంశాల్లో తలపడి . మన సైనికులు పైచేయి సాధిస్తూనే వస్తున్నారన్నారు. మన దేశం 1971లో నేరుగా చేసిన యుద్ధాల్లో ఇండో-పాక్ యుద్ధానికి ఎంతో ప్రాధాన్యం ఉంది అన్నారు. ఆ పోరులో పాకిస్థాన్ను భారత బలగాలు ఓడించాయన్నారు. ఫలితంగా బంగ్లాదేశ్ ప్రత్యేక దేశంగా ఏర్పడింది. ఈ యుద్ధం ద్వారానే ఇండియన్ ఆర్మీ, వైమానిక దళం, నావికాదళం తో పాటు ఇతర సాయుధ దళాల సత్తా ప్రపంచానికి తెలిసింది. అప్పట్లో బంగ్లాదేశ్ పాకిస్థాన్లో భాగంగా ఉండేది. ఆ భూభాగాన్ని తూర్పు పాకిస్థాన్ అని పిలిచేవారు. అక్కడి ప్రజలు స్వతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేశారు. ఆ పోరాటం ఉద్ధృతమైన సమయంలో%ూ% 1971 డిసెంబర్ 3న పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభమైంది. బంగ్లాదేశ్కు మద్దతుగా మన దేశం పాక్తో పోరాడింది. పదమూడు రోజుల పాటు జరిగిన పోరులో భారత్ పైచేయి సాధించింది. డిసెంబర్ 16న పాకిస్థాన్ సైన్యం లొంగిపోయి, యుద్ధంలో ఓడిపోయినట్లు అంగీకరించింది. అనంతరం ఆ దేశం నుంచి బంగ్లాదేశ్ విముక్తి పొందింది. అప్పటి నుండి యుద్ధంలో సాధించిన విజయానికి గుర్తుగా డిసెంబర్ 16ను భారతదేశం, బంగ్లాదేశ్లో 'విజయ్ దివస్' గా జరుపుకుంటున్నారు . ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ లింగన్న మరియు ప్రేరణ యుత్ డెవలప్మెంట్ సభ్యులు నూలు నాగేశ్వరరావు, నవీన్ కుమార్, మాజీ కేంద్ర ప్రభుత్వ వాలెంటర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను మానవతా కోణంలో పరిష్కరించండి








## -పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 187 ఫిర్యాదులు

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, డిసెంబర్ 16, రిపబ్లిక్ న్యూస్ ::

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోపాటు మానవతా కోణంలో ఆలోచించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమీక్ష నిర్వహించి, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కరించే దిశలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రెండు రోజులపాటు జరిగిన కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికలు విజయవంతం చేసిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులను కలెక్టర్ అభినందించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రతి సమస్యను మానవతా కోణంలో ఆలోచించి గడువులోగా ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇవ్వడంతో పాటు సమస్య పరిష్కారానికి చివరి వరకు వేచి చూడకుండా గడువులోపే పరిష్కరించాలన్నారు. గడువులోపు నాణ్యతగా పరిష్కరించకపోవడం వల్లే జిల్లా ప్రగతి కుంటుపడుతోందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. నగరవనం, నగర వాటికల ఏర్పాటుకు స్థలాలను అన్వేషించాలని ఆర్డీఓలను ఆదేశించారు. ప్రతి శాఖలో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని ఇందులో చురుకైన, బాధ్యత కలిగిన అధికారులను నియమించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజాభివృద్ధికి సంబంధించి అన్ని శాఖల సమాచారం సమీకృతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లాలో జరిగే అన్ని శాఖల కార్యకలాపాలపై ప్రభుత్వం నిఘా పెట్టిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు జాగ్రత్తగా పనులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 24వ తేదీ వరకు (గుడ్ గవర్నెన్స్ వీక్) సుపరిపాలన వారోత్సవాలు నిర్వహిస్తోందని ఈ మేరకు ప్రజా సర్వీసులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంధన పరిరక్షణ – విద్యుత్ ఆదా సంబంధిత అంశాల గోడపత్రికలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సంబంధిత విద్యుత్ అధికారులు ఆవిష్కరించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు డోన్ మండలం రాయదుర్గం గ్రామ కాపురస్తురాలు కావేరమ్మ తన జీవనోపాధికి గేదెలు, ఆవులతో పాడి నిర్వహించుకునేందుకు రుణం మంజూరు చేయించాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. వెలుగోడు మండల కేంద్రానికి చెందిన రాజేంద్ర తాను కొన్ని సంవత్సరాల నుండి వెలుగోడు అటవీ ప్రాంతం నుండి వెదురు బొంగులు తెచ్చుకొని బుట్టలు, గంపలు, తడికెలు చేసుకొని జీవనోపాధి చేసుకునేవాడిననీ.... ప్రస్తుతం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు అడివిలోకి అనుమతించడం లేదని అడివిలోకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 187 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# పోలీసు ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి 96 ఫిర్యాదులు







## విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల క్రైం, డిసెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):

పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 96 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

### ఫిర్యాదులలో కొన్ని

1).నంద్యాల మండలం చాపిరేవులలోని శిల్ప నగర్ కు చెందిన కుమార్ అనే వ్యక్తి నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మ పలికి నా వద్ద నుండి 2,30,000/- వేల రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణంలోని సుమలత జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2).గుర్తు తెలియని వ్యక్తులు మేము షాప్ క్లూస్ నుండి కాల్ చేస్తున్నాము. మీరు మొదటి విన్నర్ గా ఎంపిక చేయబడ్డారని, ప్రైజ్ మనీ కింద కారు వచ్చిందని చెప్పి నమ్మబలికి నా వద్ద నుండి 23,51,440/-లక్షల రూపాయలు ట్రాన్స్ఫర్ చేపించుకొని డబ్బులు ఇవ్వకుండా, కారు ఇవ్వకుండా మోసం చేయడం జరిగిందని నాకు న్యాయం చేయండని పాణ్యం గ్రామానికి చెందిన రామకృష్ణ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3).నేను మా ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ వేసుకొనిచుండగా గోడ పారులో భాగం ఉన్న నీకు భాగం లేదని మా బావ అబ్దుల్ రెహమాన్ అడ్డుపడుతున్నాడని నాకు న్యాయం చేయండని కోవెలకుంట్ల గ్రామానికి చెందిన %ూ%. షంషూన్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

4).డోన్ మండలము చిన్నమల్కాపురం ,కమలాపురం గ్రామము భూముల యందలి సర్వే నెం. 735 యిందుపైకి య.4-76 సెంట్లు, సర్వే నెం. 732/2 యిందుపైకి య. 3-76 సెంట్లు విస్తీర్ణము గల భూమిని నాకు తెలియకుండా ఇతరులు ఫేక్ ఆధార్ కార్డు, ఫేక్ పాసుపుస్తకము సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని నాకు న్యాయం చేయండని డోన్ పట్టణానికి చెందిన దూదేకుల అలిమాబి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పి.జి.ఆర్. ఎస్ ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

## గుంటూరులో జరిగిన మాల మహా గర్జన సభలో పాల్గొన్న

# రాయలసీమ నాయకులు యన్.అబ్రహం, కే.అంకన్న.

పాములపాడు డిసెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్):-

గుంటూరులో జరిగిన మాల మహా గర్జన భారీ బహిరంగ సభకు పాములపాడు నుండి జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల్ల.అబ్రహం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ల ఆధ్వర్యంలో రెండు వాహనాలలో వెళ్లి పాల్గొనడం జరిగింది.

మాలల మహా గర్జన సభలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు %డ% మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ మరియు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది జగ్గారపు మల్లిఖార్జులతో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు యన్.అబ్రహం లు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మేము ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ కొరకు కమిటీలు వేయడము దారుణమని అన్నారు. అన్నదమ్ములుగా ఉన్న మాల మాదిగ సోదరులను కేవలం రాజకీయ లబ్ధికోసం కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాల ఆడుతున్న డ్రామా అని అన్నారు. ఏ ఎలక్షన్లు వచ్చిన వర్గీకరణకు మద్దతు ఇచ్చే పార్టీలను ఓటు అనే ఆయుధంతో ఓడగొడతామని హెచ్చరించారు.మాలల మహాగర్జన గుంటూరు మీటింగ్ కి వచ్చిన ప్రతీ మాల సోదర,సోదరిమనులకు నా అభినందనలు. మీటింగుకు రాకుండా ఉన్న మాల కులంలో ఉండిరిజర్వేషన్స్ లో పదవులు పొందిన అనుభవించిన, అనుభవిస్తున్న వార్డ్ మెంబర్లు,సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసిలు, కౌన్సిలర్లు,జడ్పీ చైర్మన్స్, ఎంఎల్ఏలు ఎంఎల్సీలు, ఎంపీలు, మంత్రులు,మాజీలు అయిన వాళ్లకు రాజకీయ ఉద్దండుల అందరికి కూడా పేరుపేరునా మ నమస్కారాలు పెడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నాగేష్, లాజరస్, ఇస్కాల ఎం.జాన్ బాబు, కే.నాగరాజు, దామగట్ల నల్లమల్ల ఏసన్న, కే.రఘు, కే.తిలక్, నల్లమల దాసు, తదితర నాయకులు, కార్యకర్తలు






పాల్గొన్నారు.

## సురక్షితంగా గమ్యం చేరాలి



మహానంది, డిసెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్)

వాహనదారులు నిదానంగా వెళుతూ సురక్షితంగా గమ్యం చేరుకోవాలని మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి సూచించారు. మహానంది సమీపంలోని అయ్యన్న నగర్ గ్రామం వద్ద సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. రికార్డులు లేని పలు వాహనాలకు జరిమానాలు విధించారు. ఆయన మాట్లాడుతూ మితిమీరిన వేగం ప్రాణాల మీదికి తెస్తుందని అన్నారు. బైకుల మీద వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు

## వసతి గదుల నిర్మాణానికి ఏర్పాట్లు



మహానంది, డిసెంబరు16,(రిపబ్లిక్ న్యూస్)

భక్తుల సౌకర్యార్థం వసతి గదుల నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈఓ శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం నాగనంది సముదాయం ప్రాంగణంలో దేవస్థానం నిధులు 10కోట్లా 50లక్షల రూపాయలతో 55 వసతి గృహాలు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డి ఈ శ్రీనివాస ప్రసాద్, ఏ ఈఓ మధు, ఏ ఈ శ్రీనివాసులు, మనోజ్,దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లి కూతుర్లను కాపాడి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఆత్మకూరు పోలీసులు



నంద్యాల క్రైం, డిసెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):

ఆత్మకూరు మండలానికి చెందిన సిద్దాపురం గ్రామం నందు మేరీ, ఈశ్వర్ భార్యాభర్తలు గొడవపడి మేరీ అనే అమ్మాయి తన సొంత పుట్టినిల్లు అయిన ఎస్. ఎన్.తాండ గ్రామానికి రావడం జరిగింది. మరల ఫోన్ నందు భార్యాభర్తలు గొడవపడి ఇంటి నుండి తన కూతుర్లను రేణుక (15) నవీన (8) సంవత్సరాలు లను తీసుకుని చనిపోతాను అని చెప్పి బయలుదేరి రాగా ఆ విషయాన్ని మేరి తల్లి, భర్త ఈశ్వర్ ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కి వచ్చి చెప్పగా వెంటనే స్పందించి ఎస్పీ, ఆత్మకూరు డిఎస్పి ఆదేశాల మేరకు సెల్ఫోన్ లొకేషన్స్ ఆధారంగా ఆమె ట్రాక్ను కనుగొని శ్రీశైలం నందు కనుక్కొని పట్టుకుని పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి కౌన్సిలింగ్ చేసి ఆమె తల్లికి అప్పగించడమైనది.

## ఆల్ ఇండియా ప్రభుత్వాహన డ్రైవర్ల సంఘం అధ్యక్షుడికి సన్మానం.



నంద్యాల, డిసెంబర్ 16, రిపబ్లిక్ న్యూస్ ::

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహన డ్రైవర్ల అసోసియేషన్ నంద్యాల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ప్రభుత్వ వాహన డ్రైవర్స్ అసోసియేషన్ భవనం నందు ఆల్ ఇండియా ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘము కాన్ఫడరేషన్ అధ్యక్షులుగా ( ప్రెసిడెంట్ గా ) ఏకగ్రీవంగా ఎన్నికైన వై నాగేశ్వరరావును, అలాగే డి.ఐ.పి.ఆర్.ఓ నంద్యాల కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన ఎం త్రినాధ్ ని సన్మానించుట జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం అధ్యక్షులు యం. అబ్దుల్ ఖాదర్ తో పాటు ఉపాధ్యక్షులు శ్రీను, కార్యదర్శి పోల్ రెడ్డి, మరి కొందరు సభ్యులు, అసోసియేషన్ సభ్యులు మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మహానందీశ్వర దంపతులకు వైభవంగా పల్లకీ సేవ



మహానంది, డిసెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):
మహానందిలో కొలువైన మహానందీశ్వర దంపతులకు సోమవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు నాగేశ్వర శర్మ, శాంతారాంఘుటై, హనుమంతశర్మ,అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, అలంకార హారతులు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల పల్లకి ఉత్సవం కన్నులపండువగా సాగింది. పలు ప్రాంతాల భక్తులు పల్లకిని మోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

# అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో రిజిష్టర్ చేయాలి

### -అర్జీదారులకు కూర్చునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




లికర్నూలు, డిసెంబరు, 16( రిపబ్లిక్ న్యూస్): : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కు వచ్చే అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారం పురోగతిపై అధికారులతో సమీక్షించారు..జిల్లాలో పిజిఆర్ఎస్ కు సంబంధించి అర్జీల పరిష్కారం బాగానే ఉందని, కానీ ఇంకా మెరుగు పరుచుకోవల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి వచ్చిన అర్జీలను రిజిస్ట్రేషన్ చేయకుండా తీసుకుంటున్నట్లు ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అలా చేయకూడదని, అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు..జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో వచ్చే అర్జీలు అన్నీ ఆన్లైన్ లో నమోదు అయ్యేలా జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు,మునిసిపల్ కమిషనర్ లు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీదారులకు కూర్చునేందుకు, అర్జీలు రాసుకోవడానికి వీలుగా జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అర్జీ పరిష్కారం అయిన తరువాత ఎండార్స్మెంట్ తో పాటు అందుకు సంబంధించిన విచారణ నివేదికలను కూడా వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..అర్జీని సక్రమంగా పరిష్కరించకుండా క్లోజ్ చేస్తున్నారని, నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.అర్జీ రీఓపెన్ అయితే, తదుపరి ఉన్నతాధికారులు అర్జీ పరిష్కారంపై విచారణ చేసి నివేదికను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా అర్జీ క్లోజ్ చేసే సమయంలో సంబంధిత అర్జీదారుడితో మాట్లాడి క్లోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..

రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు తీసుకున్న తర్వాత ప్రింటెడ్ రశీదు ఇవ్వడం లేదని ఫీడ్ బ్యాక్ వచ్చిందని, రెవెన్యూ సదస్సుల్లో ప్రింటెడ్ రశీదు ఇచ్చేలా చూడాలని, అలాగే పిజిఆర్ఎస్ లో కూడా రశీదులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

రీ ఓపెన్ కేసులు పత్తికొండ ఆర్డీఓ కు సంబంధించి 6, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే పత్తికొండ కు సంబంధించి 4, కర్నూలు ఆర్డీఓ కు సంబంధించి 3, డిపిఓ కు సంబంధించి 2 పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి 7 పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన వెరిఫై చేసి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దు..




–అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్...



ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ స్పష్టం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డివోలు వెంకట ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

### ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్
### షెడ్యూల్ విడుదల చేసిన బోర్డు
### మార్చి నెలాఖరు నుంచి పది పరీక్షలు?



హైదరాబాద్,డిసెంబరు16 : రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 3వ తేదీ నుంచి జరగనున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ను ఇంటర్ బోర్డు అధికారులు సోమవారం విడుదల చేశారు. మార్చి 5 నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్, మార్చి 6వ తేదీ నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతాయి. మార్చి 25వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్ పరీక్షల్లో భాగంగా ఎథిక్స్, హ్యూమన్ వ్యాల్యూ పరీక్షలను జనవరి 29వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నారు. జనవరి 30వ తేదీన ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలను ఉదయం 10 నుంచి 1 గంట వరకు నిర్వహించాలని అధికారులు సూచించారు. జనవరి 31వ తేదీన ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీషు ప్రాక్టికల్ పరీక్షలను, ఫిబ్రవరి 1వ తేదీన ఇంటర్ సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు.

ఫిబ్రవరి 3వ తేదీ నుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు జరగనున్నాయి. ప్రతీ రోజు రెండు సెషన్స్లో ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. మొదటి సెషన్ను ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, రెండవ సెషన్ను మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్ వివరాలు (మొదటి ఏడాది పరీక్షలు)

తేదీ పరీక్ష పేరు
05-03-2025 సెకెండ్ ల్యాంగ్వేజి పేపర్-1
07-03-2025 ఇంగ్లీషు పేపర్-1
11-03-2025 మ్యాథమేటిక్స్ పేపర్-1ఏ,
బోటనీ పేపర్-1,
పొలిటికల్ సైన్స్ పేపర్-1
13-03-2025 మ్యాథమేటిక్స్ పేపర్-1బి,
జంతుశాస్త్రం పేపర్-1,
చరిత్ర పేపర్-1
17-03-2025 ఫిజిక్స్ పేపర్-1,
ఎకనామిక్స్ పేపర్-1
19-03-2025 కెమిస్ట్రీ పేపర్-1,
కామర్స్ పేపర్-1
21-03-2025 పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1,
బ్రిడ్జికోర్సు మ్యాథ్స్ పేపర్-1
24-03-2025 మోడరన్ లాంగ్వేజి పేపర్-1,
జాగ్రఫీ పేపర్-1

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్ వివరాలు (రెండవ ఏడాది పరీక్షలు)

తేదీ పరీక్ష పేరు
06-03-2025 సెకెండ్ ల్యాంగ్వేజి పేపర్-2
10-03-2025 ఇంగ్లీషు పేపర్-2
12-03-2025 మ్యాథమేటిక్స్ పేపర్-2ఏ,
బోటని పేపర్-2,
పొలికల్ సైన్స్ పేపర్-2
15-03-2025 మ్యాథమేటిక్స్ పేపర్-2బి,
జంతుశాస్త్రం పేపర్-2,
చరిత్ర పేపర్-2
18-03-2025 ఫిజిక్స్ పేపర్-2,
ఎకనామిక్స్ పేపర్-2
20-03-2025 కెమిస్ట్రీ పేపర్-2,
కామర్స్ పేపర్-2
22-03-2025 పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2,
బ్రిడ్జికోర్సు మ్యాథ్స్ పేపర్-2
25-03-2025 మోడరన్ లాంగ్వేజి పేపర్-2,
జాగ్రఫీ పేపర్-2

మార్చి నెలాఖరు నుంచి టెన్త్ పరీక్షలు!

ఈ ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ ఒకటి రెండు రోజుల్లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికారులు కసరత్తును చేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి ఈ పరీక్షలు ప్రారంభం అయ్యే విధంగా షెడ్యూల్ను రూపొందిస్తున్నట్టు సమాచారం. ఏడు రోజుల పాటు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ను త్వరలోనే విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు.